ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- లేనిపక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తాం
- తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా, క్యాబ్ డ్రైవర్ల సంఘాల జెఎసి హెచ్చరిక
- ఆర్‌టిఎ కమిషనర్ ఆఫీస్ ముట్టడి
- ఆఫీస్‌లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించిన డ్రైవర్లు
- అడ్డుకుని ఈడ్చుకెళ్లి అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వందశాతం పెరిగిన ఇంధన ధరలు, ఆదాయం పతనంతో రవాణారంగం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఆటో రిక్షా అండ్ క్యాబ్ డ్రైవర్ల సంఘాల జెఎసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గతంలో అనేకసార్లు విజ్ఞాపనలు, ధర్నాలు, పోరాటాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి ఆటో రిక్షా, క్యాబ్ డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలంది. లేనిపక్షంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించింది. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర ఆటో రిక్షా అండ్ క్యాబ్ డ్రైవర్ల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ఆటో రిక్షా, క్యాబ్ డ్రైవర్లు ముట్టడించారు. పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కమిషనరేట్‌లోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. డ్రైవర్లకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ క్రమంలో నిరసనకారులు రహదారిపై బైఠాయించగా పోలీసులు బలవంతంగా ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు బి.వెంకటేశం (ఎఐటియుసి), వి. మారయ్య (బిఆర్‌టియు), శ్రీకాంత్(సిఐటియు), ఏ.సత్తిరెడ్డి (టిఏడిఎస్), కిరణ్ (ఐఎఫ్‌టియు), షేక్ సలావుద్దీన్, సతీష్, నగేష్(క్యాబ్స్ యూనియన్) మాట్లాడారు.



ఆర్‌టిఎ కమిషనర్ ఎదుట ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

ఆటో, క్యాబ్ డ్రైవర్లు పేదరికంలో జీవిస్తున్నారని, 2014 నుంచి ఇప్పటివరకు ఆటో మీటర్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచకపోవడం దారుణమని అన్నారు. నిత్యావసర వస్తువులతోపాటు, పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు వంద శాతం పెరగడంతో రవాణారంగ కార్మికులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అసంఘటిత రంగంలోని ఆటో కార్మికులు కార్మిక చట్టాల పరిధిలో లేరని, వారికి ఈఎస్‌ఐ, పీఎఫ్ వంటివి లేవని, ప్రభుత్వం నుంచి ఎలాంటి సామాజిక భద్రత ప్రయోజనాలూ పొందడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల మనోవేదనలను ప్రభుత్వం అర్థం చేసుకొని, తక్షణమే ఆటో మీటర్ ఛార్జీలు పెంచి, కార్మికుల సంక్షేమానికి రవాణారంగ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త ఆటో పర్మిట్ల జారీ నిషేధం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి దొరకకుండా పోతుందని, నిషేధం ఎత్తివేసి 25 వేల కొత్త ఆటో పర్మిట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రోడ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్‌లు, నూతన మోటర్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్, ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రపై ఒత్తిడి తేవాలని కోరారు. ఆటోరంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్-సిఐటియు నగర కార్యదర్శి అజయ్ బాబు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ నేతలు కొంరెల్లి బాబు, సీహెచ్. జంగయ్య, ఎండీ. ఒమర్ ఖాన్, ఎస్.కే. లతీఫ్, కృష్ణమూర్తి, ఐఎఫ్‌టీయూ ప్రవీణ్, బిఆర్‌టియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందు పోయను.. పైసలు పంచను

- ప్రజల దయ ఉంటే ఎమ్మెల్యేగా గెలుస్తా
- లేకపోతే ఇంట్లో ప్రశాంతంగా కూర్చుంటా
- మంత్రి కెటిఆర్ కీలక వ్యాఖ్యలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'ఓట్ల కోసం మందు పోయించి, పైసలు పంచే వారిని నమ్మొద్దు. ఓట్ల కోసం నా జీవితంలో మందు పోయలేదు. పైసలు పంచలేదు. వచ్చే ఎన్నికల్లోనూ మందుగానీ, పైసలుగానీ పంచబోను. మీ దయ ఉంటే మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తా. లేదంటే ఇంట్లో ప్రశాంతంగా కూర్చుంటా' అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ తన నియోజకవర్గ కేంద్రమైన రాజన్నసిరిసిల్ల జిల్లాలో కీలకవ్యాఖ్యలు చేశారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. చింతల్‌ఠాణా ఆర్అండ్‌ఆర్ కాలనీలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకుని కలెక్టరేట్‌లో బిసి బంధు చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. 'దేశంలో ఎక్కడా లేనివిధంగా 12లక్షల మందికి కల్యాణలక్ష్మి కింద నిధులిచ్చాం. సెప్టెంబర్‌లో సిరిసిల్లలో మెడికల్ కాలేజీని సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. రైతు బీమానే కాదు.. నేతన్న బీమా కూడా మొదలుపెట్టాం. ఓట్ల కోసం విపక్ష నేతలు వచ్చినప్పుడు 60ఏండ్లుగా చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయండి' అంటూ ప్రజలను కోరారు. బిడ్డ కడుపులో పడిన దగ్గర నుంచి మొదలుకుంటే.. వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఏకైన సర్కారు కూడా తమదేనన్నారు.

రేషన్ డీలర్ల కమిషన్ పెంపు

మంత్రులతో చర్చలు సఫలం



రేషన్ డీలర్లతో సమీక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రేషన్ డీలర్ల కమిషన్‌ను మెట్రిక్ టన్నుకు రూ.1,400ను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. తెలంగాణ ఏర్పాటు సమయంలో రూ.200గా ఉన్న కమిషన్‌ను దశల వారీగా పెంచుతూ వచ్చారు. ఈ పెంపుతో రాష్ట్రంలోని 17,227 మంది రేషన్ డీలర్లు లబ్ది పొందనున్నారు. ఇందు కోసం ప్రతి ఏటా అదనంగా రూ.139 కోట్లను ప్రభుత్వం వెచ్చించనుంది. కరోనా సమయంలో చనిపోయిన 100 మంది రేషన్ డీలర్ల వారసులకు షాపులను కేటాయిస్తూ సర్కారు నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్‌తో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, రేషన్ డీలర్ల సంఘం గౌరవాధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డి, జెఎసి ప్రతినిధులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, కమిషన్‌ను అతి తక్కువ సమయంలో 700 శాతం పెంచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఏకమొత్తంలో రెండింతలు పెంచడమే కాకుండా ప్రధానమైన 13 అంశాలను పరిష్కరించినట్టు వారు తెలిపారు.

డీలర్ల కమిషన్ పెంపు సహా తమ ఇతర సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రేషన్ డీలర్లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన మంత్రులు, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు సమావేశంలోనే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాలశాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, రేషన్ డీలర్ల జెఎసి ప్రతినిధులు నాయికోటి రాజు, మల్లిఖార్జున్, రవీందర్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100మంది రేషన్ డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేయడం, రాష్ట్రంలో అమలవుతున్న రైతు, నేత, గౌడ తదితర బీమాల తరహాలో రేషన్ డీలర్లకు రూ.5 లక్షల బీమా అమలు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి ప్రతీ డీలర్‌ను తీసుకురావడం, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం వేసేలా వేబ్రిడ్జిల ఏర్పాటు, డీలర్‌షిప్ రెన్యూవల్ కాలాన్ని ఐదేండ్లకు పెంచడం,రేషన్ డీలర్‌షిప్ వయోపరిమితిని 40 నుండి 50 ఏండ్లకు పెంపు, అంత్యక్రియల నిర్వహణకు తక్షణ సాయం రూ.10 వేలు,1.5 క్వింటాళ్ల వేరియేషన్ను కేసుల పరిధినుంచి తీసేయడం, హైదరాబాద్‌లో రేషన్ భవన్ నిర్మాణానికి భూకేటాయింపు వంటి డిమాండ్లకు సానుకూలత తెలిపారు.

ఫ్యాన్సీ నెంబర్లతో రవాణా శాఖకు భారీ ఆదాయం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మార్కెట్లో ఫ్యాన్సీ నంబర్లకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఖరీదైన కార్లు, బైకులకు తోడు ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ ఉంటే ఆ కిక్కే వేరు. దీంతో వాహనదారుల అభిరుచిని రవాణా శాఖ 'క్యాష్' చేసుకుంటోంది. తాజాగా ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా తెలంగాణ రవాణాశాఖకు భారీ ఆదాయం సమకూరింది. ఖైరతాబాద్ ఆర్‌టిఎ కార్యాలయంలో మంగళవారం ఒక్క రోజే రూ.53,34,894ల ఆదాయం వచ్చింది. వేలంలో అత్యధికంగా టిఎస్ 09 జిసి 9999 నంబరు రూ.21,60,000 పలికింది. అత్యల్పంగాటిఎస్09 జిడి 0027 నంబర్‌ను రూ. 1,04,999కి కొనుగోలు చేశారు.

ఏ నెంబర్ ఎంతకు కొనుగోలుచేశారంటే....

టిఎస్ 09 జిసి 9999 – రూ.21,60,000
టిఎస్ 09 జిడి0009 – రూ,10,50,000
టిఎస్ 09 జిడి0001 – రూ.3,01,000
టిఎస్ 09 జిడి 0006 – రూ,1,83,000
టిఎస్ 09 జిడి 0019 – రూ,1,70,000
టిఎస్ 09 జిడి 0045 – రూ.1,55,000
టిఎస్ 09 జిడి 0007 – రూ.1,30,000
టిఎస్ 09 జిడి 0027 – రూ. 1,04,999

లౌకిక, ప్రజాస్వామిక శక్తులకు తీరని లోటు

- జహీరుద్దీన్ అలీఖాన్ మరణం పట్ల ఆవాజ్ సంతాపం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సియాసత్ ఉర్దూ దిన పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి పట్ల ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ మంగళవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలీఖాన్ అభ్యుదయ వాదిగా, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం తన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద, నియంతృత్వ ప్రమాదాన్ని నిలువరించడానికి అనేక ప్రజా సంఘాలు లౌకిక, వామపక్ష, ప్రజాస్వామిక, సామాజిక శక్తులతో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. వివిధ విపత్తుల సందర్భంతో బాధితులకు, పేద ప్రజలకు సహకారం అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి లౌకిక, ప్రజాస్వామిక, సామాజిక శక్తులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలికా సాధికారతే బిబిజి లక్ష్యం

హైదరాబాద్ : బాలికల సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తున్నామని బిబిజి చైర్మన్, ఎండి ఎంవి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. 2040 నాటికి 20 లక్షల ఆడపిల్లలను శక్తివంతం చేయడం ద్వారా నిజమైన సంపదను సృష్టించాలని నిర్దేశించుకున్నామని తెలిపారు. తెలంగాణలోని పెద్దంబర్‌పేట, ఎల్‌బి నగర్, వనస్థలిపురంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 'ప్రేరణ' కార్యక్రమం నిర్వహించినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఆయా పాఠశాలల్లోని 1500పైగా విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయులకు చేరువైనట్లు పేర్కొంది.

ఎస్‌బిఐ 'పిఎం స్వనిధి' క్యాంపెయిన్



హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ పిఎంస్వనిధి పబ్లిసిటీ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. మంగళవారం దీన్ని కోఠిలోని ఆ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రన్, చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. వీధి వ్యాపారులు, సూక్ష్మ ఎంటర్‌ప్రిన్యూర్స్‌ను చేరడమే లక్ష్యంగా.. వారికి రుణాలు అందించే ఉద్దేశ్యంతో ఈ క్యాంపెయిన్ చేపడుతున్నామని జింగ్రన్ పేర్కొన్నారు. వీధి వ్యాపారులకు ఎలాంటి తనఖా లేకుండానే రూ.50 వేల వరకు రుణం అందిస్తున్నామని రాజేష్ కుమార్ తెలిపారు. ఆ పథకం వివరాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ జిఎం (ఎన్‌డబ్ల్యు-2) దేబాషిస్ మిత్రా, డిజిఎం జి భువనేశ్వరి, ఇతర ఉన్నతాధికారులు, స్టాఫ్ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సిఎం శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో

అడవినే నమ్ముకుని జీవించే నిష్కల్మశ హృదయులైన ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నదని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని (ఆగస్టు 9) పురస్కరించుకుని ఆదివాసీలకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. దేశానికే ఆదర్శంగా ఆదివాసీ అభివృద్ధి కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. ఈ దిశగా స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల కాలంగా అమలు చేస్తున్న పలు పథకాలు విజయవంతంగా అమలవుతూ వారి జీవితాల్లో గుణాత్మక మార్పుకు దోహదం చేస్తున్నాయని సిఎం వివరించారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడిన నాటి ఆదివాసీ ఆత్మగౌరవ పోరాట యోధుడు కుమ్రం భీం ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపిందన్నారు. అడవిలో మారుమూలన వున్న గోండు గూడాలకు గిరిజన తాండాలకు కూడా మిషన్ భగీరథతో తాగునీరును, కాళేశ్వరం తదితర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో, ఉచిత విద్యుత్ వ్యవసాయానికి సాగునీరును అందిస్తూ 'జల్' నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిజం చేసిందని సిఎం అన్నారు. అడవులను పునరుజ్జీవింప చేసే కార్యక్రమాలను చేపడుతూ, అటవీ భూములను రక్షణకు పకడ్బందీ చర్యలు చేపడుతూ.. దేశానికే ఆదర్శంగా 'జంగల్' ను కాపాడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అదే సందర్భంలో ఆదివాసీ గిరిజనుల జమీన్' హక్కును కాపాడుతూ అడవిని నమ్ముకుని పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ గిరిజన రైతులకు పోడు పట్టాలందించామని సిఎం తెలిపారు. 4 లక్షలకు పైగా ఎకరాల పోడు భూమిని ఒక లక్షా యాభై వేలమంది ఆదివాసీలకు పట్టాలు అందించిన దేశంలోనే అతిపెద్ద మూడవ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. వారికీ అందరితోపాటు రైతుబంధు రైతుబీమా పథకాలను వర్తింపచేస్తూ ఆదివాసీ గిరిజన రైతు కుటుంబాల వ్యవసాయానికి అండగా నిలిచామన్నారు. 'మావ నాటే మావ రాజ్' అనే ఆదివాసీల ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 2471 గూడేలను తాండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమే కాకుండా అంతే సంఖ్యలో గిరిజన, ఆదివాసీ బిడ్డలను ప్రజాస్వామిక అధికార వ్యవస్థలో భాగస్వాములను చేసామని సిఎం తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::HAYATHNAGAR
O.S.No. 804 OF 2021

BETWEEN:-
GundaRamulu ....Plaintiff
AND
TummalaVeeraVenkataBala GangadharaTilak& Another ..Defendants

To,
D-2. P.Satyanarayana, S/o.BapaRao, Age about 50 years, Occ: Business, R/o.H.No.16-2-139/3/2,AkberBagh, Malakpet,Hyderabad, Telangana.

The plaintiff herein had filed the above suit for Declaration of title & Consequential Injunction & declare Regd.Sale Deed as null and void not binding on plaintiffin respect of suit schedule property against the defendants including you.The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 30.08.2023 at 10.30 a.m.Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence this notice

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s. N. PANDU,
Advocate.
ShobanagarColony, Turkayamjal,
Rangareddy District.

IN THE COURT OF THE HON'BLE V th ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT : L.B.NAGAR
O.S.No. 476 OF 2023

BETWEEN:
Jambula Bhagyalaxmi & Others ...PLAINTIFFS
And
1.The Tahsildar, Maheshwaram Mandal, Ranga Reddy District. 2.All Concerned ...DEFENDANTS

To :
All Concerned ... Defendant No.2

Please take notice that the above case is filed by the Plaintiffs for Declarationto Declare the Plaintiffs as legal heirs and successors of Late Jambula DharmaReddy, as he died intestate on 10-05-2023 leaving behind the Plaintiffs as sole successors and legal heirs to his movable and immovable properties i.e., 1) All that the 1/2 undivided share in Open land bearing Plot No.5, admeasuring 1204.00 Sq.Yards (1/2 share comes to 604 Sq.Yards), in Sy.No.819/Part, in venture in the name and Style of "HPR Heights", situated at Mankhal Revenue Village & Gram Panchayat, Maheshwaram Mandal, Ranga Reddy District, Which is bounded by North : Plot No.4, South : 40 Feet Wide Road, East : 30 Feet Wide Road, West : Proposed 100 Feet Wide Road, which is the Suit Schedule "A" Property AND 2) All that the residential House with H.No.17-1-391/T/134/A, consisting of Ground and 2 upper floors in Plot No.134, admeasuring 266.67 Sq.Yards or 223 Sq.Mts., in Sy.No.137/1, 137/2 and 137/5, Situated at Saidabad Municipal Corporation of Hyderabad, Hyderabad District, Which is bounded by North : 30 Feet Wide Road, South : Plot No.129, East : Plot No.135, West : Plot No.133,which is the Suit Schedule "B" Property and the same is posted to 22/08/2023 for appearance of who are concerned to above case and those are directed to appear by personal or through their advocates on 22/08/2023 at 10.30 A.M. before the Hon'ble V th Addl. District Judge, Ranga Reddy District, At: L.B.Nagar, otherwise the matter will be decided on merits.

(By the Order of the Court)
S.SHASHIDHAR RAJU
MEKALA.D.SREEKANTH
Advocates
O/o: Flat No.103, Ist Floor, City Center Complex, Above
Bata Show Room, Margadarshi Colony, Kothapet, Hyderabad-102. (Ph.7989204462 # 9440597423)

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA
M.V.O.P.No. 28 / 2023

Between:
Pullagura Venkata Sai Krishna ...PETITIONER.
And
Gujjala Anil Kumar and two others ...RESPONDENTS.

To,Kakumanu Rattaiah, S/o Chandraiah, Hindu, aged about 48 years, owner of the Car bearing No.TS 07 HR 5555, R/o Door No.1-60/38, Anjaiah Nagar, Gatchibouli, Hyderabad. State of Telangana.

పై నెంబరు ఓ.పిలో మీరు 2వ రెస్పాండెంట్ అయివుండి, మీకు ఎన్ని మార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటిసు అమలుజరుపుటకు గాను పత్రికా ప్రకటన ద్వారా నోటిసు అమలు చేయుటకుగాను ది.23.08.2023వ తేదినకు తమరి హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తేదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

ఇట్లు
షేక్ కరిముల్లా
న్యాయవాది, నందిగామ
Cell:994911901

IN THE COURT OF TEH HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT: AT:L.B. NAGAR.
O.S.NO: 496 OF 2023

BETWEEN:
DUBBAKA NEELAMBAR REDDY AND OTHERS ...PLAINTIFFS.
AND
P. MALLA REDDY AND OTHERS ...DEFENDANTS.

TO,
Defendant No:2
ALL CONCERNED

whereas the Plaintiffs have filed tha above Suit for Declaration of Legal Heirs in O.S.No: 496 of 2023 and the same is coming up on22-08-2023 at 10-30 A.M before the said Court for appearance of all who got any objection/concern in respect of said suti.

Hence all are here by informed that the 22nd day of August 2023 at 10.30 A.M the matter will be called before the said court and anybody who has any concern/objection they may appear before the said court in person or through Advocate duly instructed or otherwise the matter will be decided exparte.

BY ORDER OF THE COURT.
M/S M.RAJA BABU
ADVOCATE,
Flat No: 301, Sravanthis' Bluebells Aparts, Gafoornagar, Madhapur, Hyderabad.9848062047

మహారాజశ్రీ మంగళగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.189/2020

బిట్వీన్:
వెల్లి రామమూర్తి ...వాది
వర్సెస్
వంగా బృందా అలియాస్ బ్రిందా & ఇతరులు ...ప్రతివాదులు

5వ ప్రతివాది:- తుర్లపాటి సుధాకర్, S/o సత్యనారాయణశాస్త్రి, నివాసం: హెచ్.నెం.యస్‌పిసి, సి-47, టౌన్ రైటర్ బస్తీ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

పై నెంబరు దావాలో పై తెల్పిన 5వ ప్రతివాది అయిన మీకు పై కోర్టువారి ద్వారా పంపిన దావా సమన్లు మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము ది.05-09-2023వ తేదీ ఉదయం గం.10-30 నిమిషములకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

దిండు శ్రీనివాస్,B.Com, B.L.,
వాది తరుపున న్యాయవాది,
తెనాలి, సెల్ నెం.9849229704

IN THE COURT OF THE M.V.ACT.CUM CHIEF JUDGE CITY CIVIL COURTS AT:HYDERABAD
OP.NO 370 OF 2023

BETWEEN:
Gurrala Narsimlu ...Petitioners
AND
TS RTC and 2 others ...Respondents

NOTICE

TO
3. Chandragiri Pocham, S/o, Rajam Age Major Occ; driver R/o, CCC Naspur village and Mandal, Manchirial, Manchirial Dist

Please take Notice that the above petitioner filed claim petition against the respondetn No 1 and 2, several times notices were issued to you through court and R.P but you have failed to receive the same, the case is posted on 06/09/2023. for your appearance on that day you have to appear is person or with your counsel at 10.30 A.M before the Hon'ble court, Otherwise case will be decided against you

(BY ORDER OF THIE HON'BLE COURT)
K. RANJITH KUMAR
ADVOCATE
Shri Siddhi Sai Niwas, Nagole
Bandlaguda Hyderabad
9866621201

IN THE COURT OF THE M.V.ACT. CUM CHIEF JUDGE CITY CIVIL COURTS; AT:HYDERABAD
OP NO 341 OF 2023

BETWEEN:
B. Narsaiah ...Petitioners
AND
TS RTC and 2 others ...Respondents

NOTICE

TO
3. Chandragiri Pocham, S/o, Rajam Age Major Occ; driver R/o, ccc Narspur village and Mandal, Manchirial, Manchirial Dist

Please take Notice that the above petitioners filed claim Petition against the respective No 1 and 2, several times notices were issued to you through court and R.P but you have filed to receive the same, the case is posted on 06/09/2023. for your appearance on that day you have to appear is person or with your counsel at 10.30 A.M before the Hon'ble court, Otherwise case will be decided against you

(BY ORDER OF THIS HON'BLE COURT)
K. RANJITH KUMAR
ADVOCATE
Shri Siddahi Sai Niwas, Nagole
Bandlaguda Hyderabad
9866621201

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: BAPATLA
I.A. NO. 114 OF 2022 IN
O.S. NO. 169 OF 2011

Between:
1)Dhulipalla Srinivasa Rao Slo. Siva Rama Subba Rao, R/o Railpet, Bapatla.
2) Jarugulla Naga Jyothsna w/o. Sreenivasa Rao, R/o. JNTU, Hyderabad ...Petitioners / Plaintiffs
VERSUS
R1) Dhulipalla. Narayanamma [Died] (1st Defendant)
R2) Dhulipalla Hari Babu (2nd Defendant)
R3) Manam Sridhar Babu.
R4) Manam Saritha.
R5) vejendla Sridevi.
R6) Ch.Kavitha. (3 to 6 Respondents are proposed parties) ...Respondents

TO,
R5) Vejendla Sridevi, D/o. Ammeswara Rao, W/o Thomala venkateswara Rao, R/o Plot No.205, Sri Sai Apartment ASRao Nagar, Hyderabad, Telangana State - 500038.
R6) Ch. Kavitha, D/o. Ammeswara Rao, W/o Ch. Srinivasa Rao R/o Plot No. 102. Nivya Homes, KPHB Colony, 5th Phase, Kukatpalli, Hyderabad, Telangana state.

పై నెంబరు దావాలో మొదటి ప్రతి వాది అయిన ధూళిపాళ్ళ నారాయణమ్మ గారు ది 23-04-2021 న మరణించి యున్నారు. వారి తాలుకు వారసులను పై నెంబరు దావా లో పార్టీలుగా చేర్చమని I.A .No. 114/2022 పిటీషన్ దాఖలు చేసి యున్నారు. పై నెంబరు పిటీషన్ లో రెస్పాండెంట్స్ R4 to R6 లకు నోటీసు నిమిత్తం ది: 18-08-2023 నకు శ్రీకోర్టు వారు వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను Ex Partee చేసిపరోక్షముగా తీర్మా నించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది:18-08-2.023.

Petitioners తరపు న్యాయ వాది
నల్లమోతు సుబ్బారావు అడ్వకేట్, బాపట్ల.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIORCIVIL JUDGE, AT: GIDDALUR
IA No 224 OF 2019
IN
O.S.NO. 100 OF 2019

Between:
P.ChinnaBalaKondaiah ...PETITIONER/PLAINTIFF
Vs.
Sri.PandeetiVenkatamma and others ...RESPONDENTS/DEFENDENTS

1.P.Venkatamma,W/o Late P.VeluKondaiah, aged about 85 years, Occ: House hold,
2.P.PeddaBalaKondaiah, S/o Late P.VeluKondaiah, Age:62 yrs, Occ:Retired Employee, R/o H.No.2-11-129/3,Srinagar Colony,Uppal, R.R.District, T.S.
3.P.Boes S/o Late P.VeluKondaiah, Age:55 yrs, Occ:Business,
4.P. Raja Ratnam S/o Late P.VeluKondaiah, Age:52 yrs, Occ: Business,
5.Prameela D/o Late P.VeluKondaiah, Age: about 40 yrs, Occ: House Hold, R/o H.No. 46/31, Rajeev GruhaKalpa, NTCC Road, Annojiguda, Ghatkesar (M), Ranga Reddy District, T.S
6.Swarna Kumaari D/o late P.VeluKondaiah, Age:38 yrs, Occ: House hold, R/o H.No. 2-7-116, Sri Nagar Colony, Chiluka Nagar, Uppal, R.R. District, T.S.
7.P.Abhishek S/o P. Raja Ratnam, Age:17 yrs, Occ: Student, **Represented by his Natural Guardian Mother P. Kumari,** W/o P. Raja Ratnam, Age:34yrs,Occ: House Hold, R/o.H.No.329/1, Devendar Nagar Colony, Gajularamaram, Jeedimetla, Quthbullapur (M), R.R. District, T.S.
8.P.Kumari W/o P. Raja Ratnam, Age:34yrs, Occ: House Hold, 1,3,4,7, & 8 are R/o.H.No.329/1,Devendar Nagar Colony, Gajularamaram, Jeedimetla, Quthbullapur (M), R.R. District, T.S.
...Respondents/Defendants.

Please take Summons and Notices that the above named the PLAINTIFF have instituted a suit against you for **Partition and Separate Possession** in respect of plaint schedule-A- Property i.e. land admeasuring Ac. 0.81 Cents, in Sy. No. 42/3, Situated in Lingareddypally Village, KomaroluMandal, Giddalur Sub Registration, Markapur, PrakasamDistrict and Plaint Schedule-B-Property i.e. land admeasuring Ac. 1.81 Cents, in Sy. No. 93/2, Situated in Kistampally Village, KomaroluMandal, Giddalur Sub Registration, Markapur, Prakasam, District and for Declaration to declare the sale deed bearing document no. 1521 of 2017 dated 16.06.2017 & Gift settlement deed bearing document no. 1534 of 2017 dated 17.06.2017 as null void and not binding on the plaintiff. Respondent no.8 Guardian behalf of the Respondent to.7 in IA No.224 of 2019 pending before Hon'ble on this court at this petition legal proceedings purpose court direct to take notice to Respondent No.8.The said suit and IA No.224 of 2019 is posted to 17.08.2023 for your appearance and for Written Statement & Counters (if any).

Therefore, make it convenient to present yourself either in person or through authorized agent or Advocate before the above mentioned court at 10-30 A.M on 17.08.2023. Otherwise, the matter will be decided in ex-parte in your absence.

(BY ORDER OF THE COURT)
M/s V. B. RAJUYadav
D.Siddaiah
Advocates,
Counsel for Plaintiff.
Cell NO.9866220298
Giddalur,Prakasam,Dist,AP

EYANTRA VENTURES LIMITED
(Formerly known as PUNIT COMMERCIALS LIMITED)
CIN: L72100TG1984PLC167149
Regd Office : 201, 1st Floor, SM Reddy Complex, Image Garden Road, Cyber Hills Colony, VIP Hills, Madhapur, HYDERABAD - 500081, TELANGANA
Ph. No: +91-7702974403, Email id : support@eyantraventures.com

30 జూన్, 2023న ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సంగ్రహం (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌కానివి	ముగిసిన వార్షికం ఆడిట్ అయినవి	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌కానివి
1	కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	164.81	497.05	3.13
2	కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను ముందు, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటంలు)	4.97	67.62	(2.44)
3	పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	4.97	67.62	(2.44)
4	పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	3.72	52.47	(2.44)
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి ఇమిడియున్న లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత))	3.72	52.47	(2.44)
6	ఈక్విటీ వాటా మూలధనం	144.00	144.00	24.00
7	రిజర్వులు (ఇంతకుమునుపు సంవత్సరం బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వులు మినహాయించినవి)	Rs.65.54 Lakhs As on 31-03-2023		
8	వాటా ప్రకారం ఆదాయాలు (ప్రతిది రూ.10/-) (ఎ) బేసిక్ (బి) డైల్యూటెడ్	0.26 0.26	3.64 3.64	(1.02) (1.02)

గమనిక:
1. సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజ్‌లతో త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ ఉంది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ బిఎస్ఇ లిమిటెడ్ స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్ www.bsenindia.com, మరియు కంపెనీ వెబ్‌సైట్ www.eyantraventures.com. అందుబాటులో ఉంటుంది.
2. పై ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు సిఫార్సు చేసింది మరియు 08 ఆగస్టు 2023న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది.

బోర్డ్ ఆర్డర్ ద్వారా
For EYANTRA VENTURES LIMITED
సం/-
వినిత రాజ్ నారాయణం
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 09319780

ప్రదేశం : హైదరాబాద్
తేది : 08.08.2023

తాత్కాలిక విరమణ

- డిమాండ్ల పరిష్కార హామీని స్వాగతిస్తున్నాం
- ఆర్థికపరమైన డిమాండ్లపైనా 15 రోజుల్లో స్పష్టతివ్వాలి
- లేకుంటే మరో పోరాటానికి సిద్ధం
- తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ మేరకు పంచాయతీ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్టు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి ప్రకటించింది. బుధవారం నుంచి కార్మికులు విధుల్లో పాల్గొంటారని తెలిపింది. సమ్మె విరమిస్తే సత్వరమే ఈఎస్‌ఐ, పిఎఫ్, వీక్లీ ఆఫ్, ఏటా రెండు యూనిఫారాలు అందజేత, పోస్టల్ బీమా, వారంలో ఒక రోజు సెలవు, ఎనిమిది గంటల పని, తదితర హామీలను పరిష్కరిస్తామని మంత్రి హామీనివ్వడాన్ని స్వాగతించింది. అయితే, పర్మినెంట్, వేతనాల పెంపు, తదితర ఆర్థికపరమైన డిమాండ్లను, మల్టీపర్పస్ విధానం రద్దు వంటి వాటిపై 15 రోజుల్లో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేసింది. లేదంటే మరోపోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించింది. సమ్మెను విరమిస్తున్నట్టు లేఖలు రాసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులకు జెఎసి నేతలు అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ పాలడుగు భాస్కర్, సలహాదారులు ఎమ్‌డి యూసుఫ్, కె.సూర్యం, కన్వీనర్లు పి.అరుణ్‌కుమార్, వెంకటరాజం, శివబాబు, ఎన్.దాసు, కారోబార్ల సంఘం ప్రతినిధి వి.వెంకటేశం, చాగంటి వెంకటయ్య మాట్లాడారు. 34 రోజుల సమ్మె కాలంలో ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ఒత్తిళ్లు వచ్చినా, పోలీసులు బెదిరించినా ఐక్యంగా సమ్మె చేసిన పంచాయతీ కార్మికులందరికీ అభినందనలు తెలిపారు.

సమ్మెకు సహకరించిన, మద్దతు తెలిపిన ప్రజలకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, గ్రామకార్యదర్శులకు, మేధావులకు, పార్టీలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో అన్ని పార్టీలకు చెందిన 20 మందికిపైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటం న్యాయ సమ్మతమైనదే అని మాట్లాడటం కార్మికుల పోరాట విజయమేనన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిందనీ, అందుకే మంత్రి ఎర్రబెల్లి చర్చలకు ఆహ్వానించారని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు నేతృత్వంలో జెఎసితో జరిగిన చర్చల్లో "గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉంది. సమ్మె విరమించండి..కొంత టైం ఇవ్వండి. దీనికి మంత్రి హరీశ్‌రావు, నేనూ బాధ్యత తీసుకుంటాం. అవసరమైతే జెఎసి నేతలను సీఎం దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడిస్తాం" అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారని తెలిపారు. ఆయనపై నమ్మకం ఉంచి సమ్మె విరమించాలని జెఎసిలోని కార్మిక సంఘాలన్నీ నిర్ణయం తీసుకున్నాయని చెప్పారు.

గ్రామపంచాయతీ కార్మికులకు చెందిన కుటుంబాల్లో 2.5 లక్షల ఓట్లు న్నాయనీ, అవి వచ్చే ఎన్నికల్లో కీలకం కాబోతున్నాయని చెప్పారు. ప్రభుత్వం 15 రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే మరో పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. సమ్మెకు తాత్కాలికంగానే విరామం ఇస్తున్నామనీ, ప్రభుత్వం మోసం చేస్తే అదే ఆయుధాన్ని మళ్లీ ఎక్కుపెడతామని హెచ్చరించారు. సమావేశంలో జెఎసి నాయకులు పాలడుగు సుధాకర్, గ్యార పాండు, పి. గణపతిరెడ్డి, నర్సింహారెడ్డి, ఆర్‌కె. నాయుడు, మధుసూధన్‌రెడ్డి, వెంకట్రాములు, డి. యాదయ్య, జటంకి వెంకన్న, భాను తదితరులు పాల్గొన్నారు.



అమరుల ఆశయాలకనుగుణంగా ఆర్‌టిసి విలీనం

- విలీనానికి ముందే బకాయిలు విడుదల చేయాలి
- ఆర్‌టిసి జెఎసి నాయకుల డిమాండ్
- సూర్యాపేట డిపోలో అమరులకు నివాళి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్‌టిసి సమ్మె సందర్భంగా 2019లో అమరులైన కార్మికుల ఆశయాలకు తగ్గట్టుగా సంస్థ విలీన ప్రక్రియ చేపట్టి విధివిధానాలు ఖరారు చేయాలని ఆర్‌టిసి జెఎసి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డిపోలో కార్మికులు అమరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. పలువురు ఆర్‌టిసి జెఎసి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్‌టిసి కార్మికుల పాత్ర ఎనలేనిదని, బస్సు చక్రం ఆగితేనే తెలంగాణ సాధించుకోగలిగామని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో కూడా హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు తప్పలేదన్నారు. 2015, 2019లో సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ పోరాటంలో 35 మంది కార్మికులు అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సంస్థను, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడం స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ అమరులు ఆశించిన విధంగా విలీన ప్రక్రియ చేపట్టి కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. 2017, 2021 వేతన సవరణ చేసి, 2013 వేతన సవరణ బకాయిలు, సిసిఎస్, పిఎఫ్ తదితర బకాయిలను విలీనానికి ముందే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేసిన ఉపసంఘం కార్మిక సంఘాలతో చర్చించి మెరుగైన వేతనాలు, సర్వీస్ కండిషన్స్ ఇవ్వాలన్నారు. ఆర్‌టిసి విస్తరణ కోసం కొత్తబస్సులను కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బత్తుల సుధాకర్, డోన్‌వాన్ రవికుమార్, లచ్చయ్య, పిఎం రావు, సేవ్య, లక్ష్మయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థాన ఉద్యోగుల వేడుకోలు

- ఒపిఎస్ నినాదాలతో దద్దరిల్లిన సిటీ సివిల్ కోర్టు
- 12న చలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

న్యాయస్థానాల్లో పనిచేస్తున్న ఉద్యోగులే న్యాయం కోసం వేడుకునే పరిస్థితి వచ్చింది. పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) కావాలంటూ సిటీ సివిల్ కోర్టులో ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఒపిఎస్)ను అమలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్‌ఇయు) ఆధ్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ నెల 12న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని మంగళవారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిఎస్‌సిపిఎస్‌ఇయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తప్పనిసరిగా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ తర్వాత బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వని సిపిఎస్ విధానం అన్యాయమైనదని విమర్శించారు. ఆ విధానం వద్దనీ, కన్నతల్లిలాగా చూసుకునే పాత పెన్షన్ విధానమే ముద్దని చెప్పారు. రాష్ట్రంలో 1.72 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు పాత పెన్షన్‌లో ఉన్న సమస్త ఉద్యోగులు 3.30 లక్షల మంది వారి గళాన్ని వినిపించడానికి ఈనెల 12న హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు. సిపిఎస్ సమస్య ప్రభుత్వానికి తెలిసేలా ఐక్యత చాటలని కోరారు. 309 అధికరణం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఇప్పటివరకు సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించిన ఘనత తమ యూనియన్‌దేనని చెప్పారు. ఇక మిగిలిన సర్వీస్ పెన్షన్‌ను సాధించుకుని పాత పెన్షన్‌ను పునరుద్ధరిం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బయ్య, సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోటకొండ పవన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, నాయకులు శ్యామ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు గడువు నెలరోజులు పెంచాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును నెల రోజుల వరకు పెంచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సొంత ఇంటి జాగా ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలు గృహలక్ష్మి పథకం ద్వారా నిర్మించుకోవడానికి ఈ నెల 10వ తేదీలోపే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవా కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక కారణాలతో పనిచేయకపోవడం వల్ల ఈ గడువు సరిపోదని పేర్కొన్నారు. ఫలితంగా కొంతమంది అర్హులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు గడువును మరో నెలరోజుల వరకు పొడిగించాలనీ, ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. మొదటి విడత గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికీ మూడువేల ఇండ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. అయినప్పటికీ మార్గదర్శకాల్లో పేర్కొన్న కొన్ని అంశాల వల్ల కొంతమంది అర్హులు దూరమవుతున్నారని వివరించారు. వేలాది ఆహార భద్రత కార్డుల దరఖాస్తులను పరిష్కరించకుండా ప్రభుత్వం తన దగ్గర పెండింగ్‌లో పెట్టుకోవడంతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు, చిన్నచిన్న రేకుల రూములు వేసుకుని నివసిస్తున్న పేదలు 59 జీవో కింద ఇంటి స్థలాలు పొందారని తెలిపారు. వారికి ప్రభుత్వం మొండిచెయ్యి చూపడం సరైందికాదని విమర్శించారు. ఎన్నికల ముందు డబుల్‌బెడ్రూం ఇండ్లకు రూ.ఐదు లక్షలిస్తామన్న హామీని రూ.మూడు లక్షలకు కుదించడంతో పేదల ఇంటి నిర్మాణం భారంగా మారనుందని తమ్మినేని పేర్కొన్నారు. అర్హులందరికీ ఈ పథకంలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

20 రోజులు పొడిగించాలి : ప్రజాపంథా

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును 20 రోజులు పొడిగించాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. ఇండ్లులేని నిరుపేదలందరికీ షరతుల్లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసేందుకు మూడు రోజులే గడువు ఇచ్చారని తెలిపారు. కులం, నివాసం, ఆదాయం, భూమి పేపర్లు, ఫొటోలు, ఓటర్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ ఇవన్నీ తయారు చేసుకునే వరకు మూడు రోజులు గడిచిపోతుందని పేర్కొన్నారు. తగిన సమయం ఇవ్వకపోతే పేదల పక్షాన పోరాటాలు చేయకతప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

గృహలక్ష్మి దరఖాస్తులను పొడిగించండి

- ప్రతి ఇంటికీ రూ.5.5 లక్షలివ్వాలి
- గుడిసె వాసులందర్నీ అర్హులుగా గుర్తించాలి : వ్యకాస

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గృహలక్ష్మి కింద దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల పదో తేదీని తుది గడువుగా నిర్ణయించడం సరిగాదనీ, గడువును పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కుల, ఆదాయ, సదరం ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జమచేయాలనే నిబంధన లబ్ధిదారులను కుదించే చర్య అని విమర్శించారు. ఆ నిబంధనను వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే వారం నుంచి పది రోజులు పడుతుందని పేర్కొన్నారు. కేవలం రెండు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలనీ, ఆ ధ్రువీకరణ పత్రాలను జతచేయాలనటం దారుణమని పేర్కొన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇంటి స్థలమున్న వారికి రూ.5.5 లక్షలు ఇస్తామంటూ బిఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. రూ. మూడు లక్షలతో ఇల్లు ఎలా పూర్తవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలను ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. వారికి నివాసస్థల పట్టా ఇవ్వడంతో పాటు గృహలక్ష్మి లబ్ధిదారులుగా గుర్తించాలని కోరారు. వ్యక్తిగత వాంగ్మూలం ఆధారంగా గుడిసె వాసుల దరఖాస్తులను అధికారులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికను గ్రామ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాలనీ, అందులో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉండే విధంగా చూడాలని కోరారు.

అసెంబ్లీ 14 రోజులేనా?

- బిజెపి ఎమ్మెల్యేలకు రూమ్ ఇవ్వకపోవడం దారుణం : ఈటల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అసెంబ్లీ సమావేశాలను ఈ ఏడాది 14 రోజుల పాటే నిర్వహించడం దారుణమని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. గతంలో 55 నుంచి 60 రోజులు నడిచేవని గుర్తుచేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేండ్ల పాటు అన్ని పార్టీల సభ్యులూ సహకరించారనీ, తెలంగాణలో ప్రశాంతంగా సమావేశాలు నిర్వహిస్తున్నామనే కితాబు వస్తుందని స్పీకర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో అన్ని పార్టీల సభ్యులకూ అసెంబ్లీ ఆవరణంలో రూములను కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. బిజెపి ఎమ్మెల్యేలం ముగ్గురమున్నా రూమ్ కేటాయించకపోవడం అన్యాయమన్నారు. తమ హక్కులను కాపాడాల్సిన స్పీకర్ బాధ్యతను మరిచారనీ, దీంతో తాము సెక్యూరిటీ రూముల్లో కూర్చొని నోట్లు రాసుకున్నామని తెలిపారు. అధికార పార్టీ సభ్యులు ఎంత సేపు మాట్లాడినా అవకాశమిచ్చారనీ, తాము లేవగానే సిఎం, మంత్రుల వైపు చూస్తూ స్పీకర్ బెల్ మోగించడం దారుణమని విమర్శించారు. దళితుల నుంచి 5800 అసైన్డ్ భూములను బెదిరించి ప్రభుత్వం లాక్కున్నదని విమర్శించారు. కలెక్టర్లకు టార్గెట్లు పెట్టి భూములను అమ్మించడం దారుణమన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని రెండో ఎఎన్‌ఎంల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న తమను రెగ్యూలర్ చేయాలని, కొత్తగా రిక్రూట్‌మెంట్ కోసం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని రెండో ఎఎన్‌ఎంలు, ఎంపిహెచ్‌ఎ(ఎఫ్)లు పోరుబాట పట్టారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 48 గంటల నిరసన కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 1520 ఎంపిహెచ్‌ఎ (ఎఫ్) పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన నోటిఫికేషన్ 2/2023ను రద్దు చేసి రెండో ఎఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా పని చేస్తున్న వీరి సర్వీస్‌కి.. ఉద్యోగాల భర్తీలో 20 శాతం వెయిటేజీ ఇస్తున్నట్టు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో వీరిని 'రూల్ ఆఫ్ రిజర్వేషన్' మెరిట్ రోస్టర్ ప్రకారం ఎంపిక చేశారని, మళ్లీ పరీక్ష రాయమనడం సరికాదని తెలిపారు. ఇప్పటికే చాలా మందికి వయసు దాటి పోతుందని, వీరిని ఖాళీలు ఉన్న పోస్టులో రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక వేళ ప్రభుత్వం పట్టించుకోకుంటే 15వ తేదీ నుంచి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంపిహెచ్‌ఎ(ఎఫ్)లందరూ సమ్మెలోకి వెళ్తారని స్పష్టంచేశారు. కార్యక్రమం టీయూఎంహెచ్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు సంజూ జార్జ్, వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, సలహాదారు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పుష్ప, షాదుల్లా, గంగజమున, వీణ, సరోజ, ప్రమీలతో పాటు జిల్లాలో ఉన్న 32 పీహెచ్‌సీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జడ్‌పి చైర్మన్‌పై అసమ్మతి గళం

- సమావేశానికి హాజరుకాకుండా జడ్‌పిటిసిల సమావేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిజామాబాద్ జిల్లా జడ్‌పి చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావుపై జడ్‌పిటిసిలు అసమ్మతి గళం వినిపించారు. మంగళవారం నిర్వహించిన జడ్‌పి సమావేశానికి హాజరుకాకుండా.. నగరంలోని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. నిధులు విడుదల, కేటాయింపులో జడ్‌పిటిసిలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన 24 మంది జడ్‌పిటిసిలు సమావేశానికి రాలేదు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి ఒక్కొక్క జడ్‌పిటిసి మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. దాంతో కోరం లేక సమావేశం వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన జడ్‌పిటిసిలు మాట్లాడుతూ.. చైర్మన్ తమను పట్టించుకోవడం లేదని, అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కనీసం మంత్రులను కలవడానికి కూడా తీసుకెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొందరు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు తమకున్న పరిచయంతో కనీసం తమ మండలంలో ఎటువంటి అభివృద్ధి లేదని, తమను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవితను కలవడంతో 14 మంది సభ్యులకు రూ.10 లక్షల చొప్పున నిధులను సిడిసి నుంచి మంజూరు చేయించారని తెలిపారు. జడ్‌పి చైర్మన్ హోదాపైనే విసుగుచెందామని, ఎన్నిసార్లు చెప్పినా మండలంలో జరిగే సమస్యలను, అధికారులతో పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవన్నారు. గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలను వచ్చే మీటింగ్‌లో ఆ పనులు ఎంతవరకు పూర్తి చేశారు.

న్యాయం, ధర్మం గెలిచింది రాహుల్‌కు అభినందనలు : అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

న్యాయం, ధర్మం గెలిచాయనడానికి రాహుల్‌గాంధీ విషయంలో సుప్రీంకోర్టు తీర్పే ఒక ఉదాహరణ అని వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'మీరు తిరిగి పార్లమెంట్‌కు రావడం దేశానికి ఎంతో అవసరం. పార్లమెంట్ వేదికగా మీ గళం వినిపిస్తారని దేశం ఎదురుచూస్తున్నది. అహర్నిశలు ప్రజాస్వామ్య రక్షణ, లౌకికవాద పరిరక్షణ, దేశ భద్రత, ఉన్నతి, ఐక్యతలపై మీ పోరాట పటిమ ఎంతో ఆదర్శం. దేశ భద్రత, ఉన్నతి, ఐక్యత వీటిపై అందరు నాయకులు కలిసి పోరాడాలి' అని అన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి బేషరతుగా షర్మిల నైతిక మద్దతు తెలిపారు.

ఉర్దూ పత్రికా రంగానికి జహీరుద్దీన్ ఎనలేని సేవలు

- జహీరుద్దీన్ అలీఖాన్‌కు మంత్రి హరీశ్ సంతాపం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో



సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ ఉర్దూ పత్రికా రంగానికి ఎనలేని సేవలందించారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి మంగళవారం అలీఖాన్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలీఖాన్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

జహీరుద్దీన్ అలీఖాన్ మరణం పట్ల సిపిఐ సంతాపం

సియాసత్ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ ఆకస్మిక మరణం పట్ల సిపిఐ రాష్ట్ర సమితి తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వామపక్ష పార్టీలంటే ఎంతో అభిమానం కలిగిన వ్యక్తి అలీఖాన్ అని గుర్తు చేశారు. చార్టెడ్ అకౌంటెంట్ కోర్స్ పూర్తి చేసిన తర్వాత 35 ఏండ్లు జర్నలిజంలో ఉండి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మరణం దురదృష్టకరమని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

మైనార్టీలకు 16 నుంచి చెక్కుల పంపిణీ

- జనాభా దామాషా ప్రకారం లబ్ధిదారుల ఎంపిక
- మంత్రి హరీశ్‌రావు వెల్లడి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మైనార్టీలకు ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సాయంలో భాగంగా ఈ నెల 16నుంచి చెక్కులను పంపిణీ చేయాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మొదటి దశలో భాగంగా ఎంపిక చేసిన 10వేల మంది లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేయాలని సూచించారు. ఇదే సమయంలో జనాభా దామాషా ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. మైనార్టీల జనాభా ఎక్కువగా ఉన్న నియోజక వర్గాలపై మరింత దృషి సారించాలని ఆయన సూచించారు. ఈ మేరకు బిసి, ఎస్‌టి, మైనార్టీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించాలంటూ సిఎస్ శాంతకుమారిని ఆదేశించారు. మైనార్టీలకు సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించేందుకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రులు హరీశ్ రావుతో పాటు మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మైనారిటీ ఆర్థిక శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్ ఇతర అధికారులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మైనారిటీలకు లక్ష ఆర్థిక సాయం, ఓవర్ సీస్ స్కాలర్ షిప్‌లు, స్మశాన వాటికలకు స్థలాల కేటాయింపు, గౌరవ వేతనం పొందే ఇమామ్, మౌజం సంఖ్య పెంపు, క్రిస్టియన్ స్మశాన వాటికలు, ఆర్‌టీఎఫ్, ఎంటీఎఫ్ తదితర అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..శ్మశాన వాటికలకు 125 ఎకరాల కేటాయింపు, గౌరవ వేతనం పొందే ఇమామ్‌లు–మౌజిన్‌ల సంఖ్య పెంపు వంటి రెండు హామీలను ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన రూ. 270 కోట్లకు అదనంగా, మరో రూ.130 కోట్లు కేటాయించి మొత్తం రూ.400 కోట్లను ఈ కార్యక్రమం అమలుకు కేటాయించాలని ఆర్థిక శాఖను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో శ్మశాన వాటికలు, ఈద్‌గాల భూముల కోసం వచ్చిన మొత్తం వినతులను క్రోడీకరించాలనీ, ఈ దిశగా పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు.

డబుల్ ఇళ్ల సర్వేకు తొమ్మిదేండ్లు పడుతుందా!

- ఇన్నేండ్లుగా ప్రభుత్వం ఏం చేస్తుంది..?
- ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్ దరఖాస్తుల పరిశీలన చేయాలి
- ఎన్నికల్లోపు ఇండ్లు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా సర్వే చేయకుండా ఏం చేస్తుందని సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ప్రశ్నించారు. ఇప్పటికైనా సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే పరిశీలిస్తూ.. ఆఫ్‌లైన్ దరఖాస్తులను పూర్తిగా విస్మరించారన్నారు. దీని కారణంగా కలెక్టర్ ఆఫీసులో అందజేసిన ఆఫ్‌లైన్ దరఖాస్తుదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లాలోనే కలెక్టర్ ఆఫీస్‌కు నేరుగా 2,84,000 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరంతా ఇండ్ల సర్వేలో భాగస్వాములు కాకుండా దూరంగా ఉంచారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు అప్పట్లో పేదలు పెద్దసంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని, అప్పుడు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అంటూ ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఇప్పుడు ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే సర్వే చేయడం వల్ల 2.84లక్షల మంది పేదలకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ఆఫ్‌లైన్‌లో నేరుగా రెవెన్యూ కార్యాలయాల్లో ఇచ్చిన దరఖాస్తులన్నిటినీ తక్షణమే పరిశీలన చేయాలని కోరారు. గ్రేటర్ పరిధిలో మూడేండ్ల కిందట నిర్మించిన లక్ష ఇండ్లకు సంబంధించి త్వరగా అర్హులను గుర్తించి కేటాయించాలని, వీలైనంత త్వరగా సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.కొల్లూర్‌లో కట్టిన 16వేల ఇండ్లకు ఇటీవల సీఎం కేసీఆర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి.. నేటికీ లబ్ధిదారులకు కేటాయించకుండా మర్చిపోయారని విమర్శించారు. మరోవైపు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇవ్వాల.. రేపు అంటూ నిరుపేదల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు.

రాజీవ్ గృహకల్ప స్కీం కింద ఇండ్లు ఇస్తామని 2005లో అప్పటి ప్రభుత్వం ఒక్కొక్కరి నుంచి రూ.వెయ్యి వసూలు చేసి.. నేటికీ ఇండ్లు ఇవ్వలేదన్నారు. వీరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అవకాశం కల్పించకపోవడం సమంజసం కాదన్నారు. రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు నెలల్లోపు ఇండ్ల కేటాయింపు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో కొంతమంది దళారులున్నారని.. డబుల్ ఇండ్ల కేటాయింపు పేరుతో లక్షల్లో వసూలు చేస్తున్నారని, అలాంటివి నమ్మి మోసపోవద్దని పేదలకు సూచించారు. దీనిపై కలెక్టర్, సంబంధిత అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మురికివాడలు లేకుండా చేస్తానని.. అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇండ్ల కోసం అవసరమైతే మరో పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మహేందర్, ఎం. దశరథ్ మాట్లాడుతూ.. తహసీల్దార్, ఆర్‌డిఒ ఆఫీసుల్లో పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని, రెండు నెలల్లో వాటిని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం ప్రతినిధులు కలెక్టర్‌రేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రావు, కె.ఎస్.రాజయ్య, సభ్యులు ఎం.అజయ్ బాబు, ఆర్.వెంకటేష్, సి.మల్లేష్, ఎస్.మారన్న, జి.కిరణ్, ఆర్.ఆశోక్, ఏ.పద్మ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరించాలి

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ వైద్యుల డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ కె.రమేశ్ రెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించాలని కోరింది. టైంబాండ్ ప్రమోషన్లకు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌ను కలిసి ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసినట్టుగానే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను కూడా ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. వైద్యారోగ్యశాఖలో ఆర్‌డిఒల పెత్తనాన్ని సహించేది లేదనీ, వారిని పర్యవేక్షణ అధికారులుగా నియమించే యోచనను విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో టైం బౌండ్ ప్రమోషన్లను వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీనియార్టీ ప్రాతిపదికన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను 33 జిల్లాలకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అడిషనల్ డిఎంహెచ్ఒ పోస్టులను డిఎంహెచ్ఒలుగా మార్చి సీనియారిటీ ప్రాతిపదికన నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధి బృందంలో డాక్టర్లు పల్లం ప్రవీణ్, బొంగు రమేష్, లాలూ ప్రసాద్ రాథోడ్, నరహరి, అజ్మీరా రంగ, ఉమా కాంత్ , రాజు, కల్యాణ్ , వినోద్, శ్రీనివాస్, భూపేందర్, రవి, రమేష్, దీన్ దయాళ్, మురళి, బాలాజీ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాగిణి, రాజ వర్ధన్ తదితరులున్నారు.